31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 13 నవంబర్ 2025 | పేజీలు : 8

### గ్రామీణ ప్రాంతాలలో ఉన్న

## నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) నవంబర్-12:** నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని డ్రీమ్ స్టార్ట్ కార్యాలయంలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన మైండ్ సెట్ మేకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి,ఇంగ్లీష్ టు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి -2లో

-అడ్డుకోని అధికారులు

యధేచ్ఛగా నాలాలు, శిఖం, ఎస్సారెస్పీ భూములు, స్మశానాల్లో ఆక్రమణలు

-అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ నంబర్లు

-ప్రజాప్రతినిధుల అండదండలు





## ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 20 :** జగిత్యాల జిల్లా కేంద్రం లో నాలాలు, శిఖం, ప్రభుత్వ భూములు యధేచ్ఛగా కబ్జాలకు గురవుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పలు వురు అక్రమ నిర్మాణాలకు పాల్పడు తున్నారు. ఎస్సారెస్పీ భూములు కబ్జాకు గురి కాగా కలెక్టరేట్ సమీపంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఎస్సారెస్పీ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు ఏకంగా రోడ్డును నిర్మించుకున్నా సంబంధిత ఉన్నతాధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. మోతె చెరువు భూములు, వాగు, శిఖం, ఎఫ్టిఎల్ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. చివరకు స్మశాన వాటికలను సైతం భూమాఫియా దారులు వదలడం లేదు. అధికారుల వైఖరిపై సర్వత్రా ఆరోపణలు, ప్రజాప్రతి నిధుల అండదండలతోనే ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

యధేచ్ఛగా ఆక్రమణలు..

జగిత్యాల జిల్లా కేంద్రంగా అవతరించినప్పటి నుంచి భూముల ధరలు ఆకాశా న్నంటాయి. ఖాళీ స్థలం కనిపిస్తే ఆక్రమిస్తున్నారు. జగిత్యాల పట్టణ సమీపంలోని మోతె చెరువు, వాగు, శిఖం, ఎఫిటిఎల్ భూములు, నాలాలు, ఎస్సారెస్పీ స్థలాలు ఆక్రమించి ఇష్టారీతిగా నిర్మాణాలు చేసినా అధికారులు పట్టించుకోకపో వడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మోతె గ్రామం శివారు జగిత్యాల మున్సిపల్ పరిధిలోని వార్డులను కలుపు కొని ఉండగా అందులోశిఖం, ఎఫ్టిఎల్ భూములు, నాలాలు ఉన్నాయి. సర్వేనం.390 నుంచి 402 వరకు పట్టణ వార్డుల్లో 10 ఎకరాల భూమి ఉంది. అంతేగాకుండా సర్వే నం.289 మొదలు కొని 319 సర్వే నంబర్లలో 70 ఎకరాల శిఖం భూమి, 20 ఎకరాల్లో ఎఫ్టిఎల్ భూములున్నాయి. ఈ భూముల ఆక్ర మిత స్థలాల్లో 400 లోపు ఇండ్ల నిర్మాణా లు చేపట్టి ఉన్నాయి. ఈ భూముల్లోని ఆక్రమిత స్థలాల్లో కట్టుకున్న ఇండ్లకు మోతె గ్రామపంచాయితీ నుంచి కొంద రు, మరికొందరు అక్రమ నిర్మాణాల ఇండ్లకు జగిత్యాల మున్సిపాలిటీ నుంచి గత పాలకవర్గ ప్రతినిధుల సహకారంతో అక్రమంగా ఇంటి నంబర్లు పొందినట్లు గతంలో ఎమ్మెల్యే డా.సంజయ్ పర్యటనలో అక్కడి ప్రజలు కొందరు విన్నవించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. జగిత్యాల పట్టణంలో ప్రధాన కాలువలు ఉన్న కరీంనగర్ రోడ్డులోని మానస స్కూల్ సమీపంలో, కృష్ణానగర్, చిలుకవాడ, మోతెరోడ్డు, బైపాస్రోడ్డు ప్రాంతాల్లో ఉన్న కాలువలపై షాపులు నిర్మించుకున్న బల్దియా అధికారులు వెనుకంజ వేస్తున్నారు. జగిత్యాల- కరీంనగర్ రోడ్డులోని మానస స్కూల్ సమీపంలోంచి ఉన్న మురికి కాలువ ఐఎంఏ భవనం సమీపంలో ఉన్న ప్రధాన కాలువపై అనేక అక్రమ నిర్మాణాలు చేశారు. ప్రతిరోజు వాటిని చూస్తున్న ఉన్నతాధికారులు, అధికార, ప్రతిపక్షాల ప్రతినిధులు పట్టించుకోక పోవడం శోచనీయమే. పట్టణ కొత్త బస్టాండులో ఒక పెట్రోల్ బంక్, షాపింగ్ కాంప్లెక్స్ స్థలం మున్సిపాలిటీదే అని హైకోర్టు తీర్పు వచ్చినప్పటికీ గత పాలకవర్గాలు పట్టించుకోలేదని అంటూ సందేహాలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా జగిత్యాల పట్టణంలోని సర్వే నెంబర్ 138 లో మున్సిపల్ కు చెందిన ప్రభుత్వ భూమి 14 ఎకరాల 04 గుంటలు భూమి ఉన్నట్టు రికార్డుల్లో ఉన్నా అందులో చాలా మట్టుకు ప్రభుత్వ భూమి కబ్జాకు -2లో

## క్రీడలు విద్యార్థులకు వినోదాన్ని కలిగిస్తాయి

-అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 12:** క్రీడలు విద్యార్థులకు వినోదాన్ని కలిగిస్తాయని, క్రీడలలో పాల్గొనడం ద్వారా విజయం సాధించే పద్ధతులను తెలుసుకుంటామని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించారు. బుధవారం స్థానిక శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు హజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రణాళికలను రూపొందిస్తున్నామని, విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించడంతో పాటు ప్రోత్సాహకాలను -2లో

## నిబంధనలకు అనుగుణంగా రోడ్లను విస్తరించాలి

-ఇరుకురోడ్ల డ్రైనేజీలపై స్లాబుల ఏర్పాటు

-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 12:** నూతనంగా నిర్మాణాలు చేపట్టే రోడ్లలో నిబంధనలకు అనుగుణంగా, ఇరుకు రోడ్ల డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి రహదారులు విస్తరింప చేయాలని అధికారులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10లక్షలు,భూపతి పూర్ గ్రామంలో 15 లక్షలు,వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలు,కట్కాపూర్ గ్రామంలో 10 లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘంలో పట్టణ ,మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా -2లో

## గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు

**మొదటి పేజీ తరువాయి....** కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 20 పాఠశాలల్లో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొంటున్న విద్యార్థులకు హైదరాబాద్ లోనే టీ వర్క్స్ సందర్శనకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. అనంతరం మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రైతులకు తూకంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని, 48 గంటల్లో బ్యాంకు ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. అంతకంటే ముందు మంథని జూనియర్ కళాశాలల ఆవరణలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈఓ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులకు వినోదాన్ని కలిగిస్తాయి



**మొదటి పేజీ తరువాయి....** కల్పిస్తున్నా మన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇష్టమైనటువంటి రంగాలలో శిక్షణ ఇప్పించాలని, పట్టు సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాంగణంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు జయకేతనం ఎగురవేయడమే కాకుండా అత్యధిక బంగారు పతకాలను గెలుచుకున్నారన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు కే.విగ్నేష్, చంద్ర ఆదిత్య, మన్నన్, మోక్షప్రద, గణేష్, 8 మంది విద్యార్థులు రజత పతకాలు, 7 విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలందరికీ పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా రోడ్లను విస్తరించాలి

**మొదటి పేజీ తరువాయి....** మంజూరైన 8 లక్షల 82వేల రూపాయల విలువగల చెక్కులను,37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 37 లక్షల 4వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ హయంలో రాయికల్ మున్సిపాలిటీకి బకాయి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.రాయికల్ పట్టణంలో ఇరుకు రోడ్ల లో డ్రైనేజీ పై స్లాబ్ వేసి వెడల్పు చేసే విధంగా ప్రయత్నం చేయాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్,తాహ సిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు మోర హన్మాండ్లు, గండ్ర రమాదేవి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,గన్నె రాజిరెడ్డి,రవీందర్ రెడ్డి, సామల వేణు, జోగిని పెల్లి తిరుపతి గౌడ్,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 77 మందికి జరిమానాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 12 :** సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు మంగళవారం రోజున కోర్టులో ప్రవేశ పెట్టగా 77 మంది మందు బాబు లకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు..

1.03 కి ఒక్కొక్కరికి 6000/- రూపాయలు జరిమానా.

2.25 మందికి ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమాన..

3.ఇద్దరికి ఒక్కొక్కరికి 1500/- రూపాయల జరిమ..

4.47 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా.

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ కృష్ణ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాదం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్య త్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగు తాయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్మికుల సమస్యలు ఐఎన్టీయూసీతోనే పరిష్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 12.:** సింగరేణి సెంటినరీ కాలనీలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, జనక్ ప్రసాద్ నాయ కత్వంలో ప్రభుత్వం మరియు సంస్థ సిఎండితో సమన్వ యంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా మని తెలిపారు.మెడికల్ బోర్డు, పేరు మార్పు వంటి అంశాలు విజిలెన్స్ కార ణంగా కొంత ఆలస్యం అవుతున్నా, కార్మి కులకు నష్టం కలగకుండా రాష్ట్ర డిప్యూ టీ సీఎం బట్టి విక్రమార్క ,రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార దిశగా యజమాన్యంతో మాట్లాడడం జరి గిందని తెలిపారు.అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం అమలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.సెంటినరీ కాలనీ నుండి గోదావరిఖనికి వెళ్లే రోడ్ సమస్యను కూడా మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన శ్రీధర్ బాబు గారు సింగరేణి అధికారులను ఆదేశించి సర్వే చేయించారు. రోడ్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని, నివాస గృహాలకు పెయింటింగ్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు.అయితే కొన్ని యూనియన్లు కార్మికుల కోసం పనిచేయకుండా, ధర్నాల పేరుతో కార్మి కులను మోసం చేస్తున్నాయని కోట రవీందర్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా నిజాయితీగా కార్మికుల పక్షాన పో రాటం చేయాలని, లేనిపక్షంలో కార్మికులే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు, సలహాదారులు జక్కుల దామోదర్ రావు, బ్రాంచ్ కార్యదర్శి నరెంద్ర శ్రీనివాస్, జిఎం కమిటీ సభ్యులు సాయి కృష్ణ, ఓసీ-1 వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ సదా నందం, ఏఎల్పీ పిట్ సెక్రటరీ కొమురయ్య పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు...

**మొదటి పేజీ తరువాయి...** గుర్తైనట్లు తెలుస్తుంది. బస్టాండ్ సమీపంలో ని ఈ సర్వే నెంబర్ లో అనేక దుకాణాలు రెండు దశాబ్దాలు గా కొనసాగుతున్న ఆక్రమణ దారులు హైకోర్టును ఆశ్రయించగా ఈ కేసుల్లో మున్సిపాలిటీ తరుపున సరిగా పట్టించుకోక పోవడంతో అనేక మంది సబ్ అగ్రిమెంట్ల ద్వారా లక్షల్లో అద్దె వసూలు చేసుకొంటూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం ఉదాసినంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తుంది. సర్వే నెంబర్ 138 లో ఇటీవల ఆరోపణలు వస్తున్నా నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆదేశాల తో సర్వే రిపోర్ట్ బహిర్గతం అయితే ఇంకా ఎంత మంది ఆక్రమణ దారుల పరిధిలో ఎంత భూమి అధీనంలో ఉందొ బయట పడే అవకాశాలు ఉన్నాయి.

**అధికారుల మధ్య సమన్వయ లోపం......**

జగిత్యాల లోని సర్వే నెంబర్ 138 లోని ప్రభుత్వ భూమి ఆక్రమణ విషయం లో ఆరోపణలు రావడం తో జిల్లా యంత్రాంగం విచారణ కు ఆదేశిస్తే మున్సిపల్, రెవిన్యూ, అధికారులమధ్య సమన్వయము లేకపోవడంతో తూతూ మంత్రంగా కొనసాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ సర్వే నెంబర్లలో మున్సిపల్ అధికారులు నిబంధన లకు విరుద్ధంగా అనేక నిర్మాణ అనుమతులు ఇచ్చినట్లు దీనిపై జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అధికారులు వ్యవహారం బయటకు వచ్చే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

**స్మశానాలు సైతం కబ్జాయే..**

జగిత్యాల పట్టణంలో రెవెన్యూశాఖ మున్సిపాలిటీకి అప్పగించిన పలు ప్రభుత్వ భూములు కబ్జాకు గుర య్యాయి. జగిత్యాల నుంచి గొల్లపల్లి వెళ్లే రోడ్డులోని స్మశాన వాటికలో సర్వే నం.639లో 4 ఎకరాల 12 గుంటలకు గానూ ప్రస్తుతం 15 గుంటలు మాత్రమే ఉంది. మోతె రోడ్డులో గల సర్వే నం.522లోని తెరాస కార్యాలయ సమీపంలోని స్మశాన వాటిక లో 2 ఎకరాల 6 గుంటలకు గానూ 1 ఎక రం 20 గుంటలు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. చింతకుంట స్మశానవాటికలో 1 ఎకరం 20 గుంటలకు గానూ 20 గుంట లు కబ్జాకు గురైంది. కొత్తవాడస్మశానవాటికలో సర్వే నం.1298లో 1 ఎకరం 37 గుంటలకు గానూ 15 గుంటలే మిగిలి ఉంది. ప్రధాన కూరగాయల మార్కెట్ కు 2 ఎకరాల 17 గుంటల స్థలం కేటా యించగా ప్రస్తుతం 15 గుంటలు మాత్ర మే మిగిలి ఉండడం పట్ల ప్రజలు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఆఫీసు గోడకు ఆనుకొని వివిధ చిల్లర వ్యాపారస్తులు అడ్డాగా మార్చుకొని వ్యాపారాలు చేస్తూ ప్రజలకు, ట్రాఫిక్ కు ప్రతిరోజు ఇబ్బంది కల్గిస్తున్నా, ప్రజలు ఫిర్యాదు ఫిర్యాదు చేస్తున్నా మున్సిపల్ కమిషనర్, సంబంధిత సిబ్బంది ఎందుకు పట్టించుకోవడం లేదని, ప్రధాన వైద్యశాల గోడకు ఆనుకొని ఆసుపత్రిలోని రోగులకు ఇబ్బందులు కల్గిస్తున్న ఆక్రమణలు అధికారులకు కనిపించడం లేదా అంటూ ప్రజాసంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. శాసనసభ ఎన్నికలప్పుడు మున్సిపల్ కాంప్లెక్స్ తీసివేసి పాత బస్టాండ్ ను విస్తరిస్తామని ఎమ్మెల్యేగా గెలిచిన డా. సంజయ్ హామీ ఇంకా కార్య రూపం దాల్చకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 1969లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ 1989లో అమలు కురాగా కొత్తవాడలో ఎలాంటి ప్రమాదాలకు, ప్రజలకు ఇబ్బంది కల్గించని పాత బస్టాండు నుంచి గంజ్ రోడ్డు వరకు మాత్రమే గత పాలకవర్గం 2019లో పలువురు హైకోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్నా పాత బస్టాండ్ నుంచి గంజ్ రోడ్డు విస్తరణ చేశారని గత పాలకవర్గాల పదవీ కాలాల్లో మాస్టర్ ప్లాన్ మేరకు మిగతా రోడ్ల విస్తరణ చేపట్టకపోవడంపై విమర్శలుండగా ప్రస్తుతం పాలకవర్గం లేకపోవడంతో ప్రత్యేక అధికారులు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో వలె అక్రమాలకు, అవినీతికి ఏకపక్ష నిర్ణయాలకు తావు లేకుండా తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త మున్సిపల్ చట్టం మార్గదర్శ కాల మేరకు ప్రజలకు పారదర్శకంగా ప్రత్యేక అధికారులు వ్యవహరించాలని, విచక్షణ అధికారా లను భారీగా కట్టబెట్టిన ప్రభుత్వం మున్సిపల్, పంచాయితీల్లో జరుగుతున్న ప్రభు త్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై, కబ్జాల పై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధితులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

**-రైతు ఉత్పత్తుల కమిటీ కొనుగోలు కేంద్ర ప్రారంభంలో ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (12) :** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించాలని, జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహ శీల్దార్ వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని డబ్బ గ్రామంలో రైతులు ఆర్ధిక ఎదగటం తోపాటు, పండిచిన పంటను వారే నేరుగా విక్రయించు కునేందుకు ఎర్పాటు అయిన రైతు ఉత్పతుల(పార్మర్ ప్రొడ్యుసింగ్ ఆర్గనైజేషన్) అధ్వర్యంలో ఎర్పాటు చేసిన కేంద్రంను రైతులు,యఫ్ ఎ ఓ అధ్యక్షుడు అబ్బటి రాజరెడ్డి, స్దానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడు తూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మీ మెస పోకుండా ప్రభుత్వ ఎర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలలో విక్రయించి ఎ గ్రేడ్ ధర 2320,బి గ్రేడ్ ధర 2300 క్వింటాలుకు పోందలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సకల సౌకర్యాలు ఉండేలా చూసు కోవాలని సూచించారు. ఈకార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,మెర్తాడి గంగరెడ్డి, నాయ కులు దేశేట్టి జివన్,బుస రాజేశ్వర్, పుప్పాల నర్సయ్య, ఎలుక అశోక్ గౌడ్,దుద్దిల లింగం,కోటీ అరుణ్,దుద్దిల భుమేశ్వర్,మల్లెశ్, మహెష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అస్మిత లీగ్ జిల్లా స్థాయి

# అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం చెయ్యాలి

**-జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (12) :** మొదటి అస్మిత లీగ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం చెయ్యాలని జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ప్రధాన రహదారి ఇందిరమ్మ చౌరస్తా నుండి బస్టాండు, మోడల్ స్కూల్ ,కేజీబీ విద్యార్థులు, జెడ్పిఎస్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ అస్మిత లీగ్ పోటీలను భారతదేశంలోని వివిధ జిల్లాలో దాదాపు 300 జిల్లాలో పోటీలో నిర్వహిస్తున్నారు మారుమూల గ్రామీణ బాలికలను క్రీడాకారులుగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం తో ఈ లీగ్ ప్రాథమిక లక్ష్యం మహిళలను భాగస్వామ్యాన్ని పెంపొందించడం ప్రోత్సహించడం క్రీడా పర్యావరణ బలోపేతం చేయడం జరుగుతుందని, జిల్లాలోని ప్రతిభను గుర్తించడానికి అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతి జిల్లాలో గుర్తింపు బృందం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఆదేశాలు మేరకు మన ఈనెల 24న మెట్ పల్లి మినీ స్టేడియంలో అస్మిత లీగ్ పోటీలను విజయవంతం చేయాలని,తల్లిదండ్రులు విద్యార్థులను తప్పనిసరి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాల న్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య,ఏఏ నరేష్,ఎస్ ఓ రజిత, క్రీడా ఉపాధ్యాయులు ఎం రాజు, అనూష విద్యర్థులు పాల్గొన్నారు.

# వేగం వద్దు ... ప్రాణం ముద్దు




**-ఎస్ఐ కిరణ్ కుమార్**

**చురకలు విలేఖరి,పెగడపల్లి, నవంబర్ 12 :** వేగం వద్దు ప్రాణం ముద్దని, వాహనదారులు నెమ్మదిగా వెళ్లి ప్రాణాలను కాపాడుకోవాలని పెగడపల్లి ఎస్ఐ ఇ. కిరణ్ కుమార్ వాహనదారులకు సూచించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ప్రమాదాల నివారణ కొరకై ఎస్ఐ కిరణ్ కుమార్ బుధవారం భారికేట్లను ఏర్పాటు చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు మూలమలుపు వద్ద బారికేట్లను ఏర్పాటు చేసి వాహదారులకు పలు సూచనలు చేశారు. కేడిసిసి మూలమలుపు వద్ద ఫ్లెక్సీలను కట్టరాదని, కట్టిన ఫ్లెక్సీ లో తొలగించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ను ఈ సందర్భంగా ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్లు చంద్రశేఖర్ గౌడ్, శ్యామ్, డ్రైవర్ సందీప్, తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ గవర్నర్

# కోదండరాం జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 12 :** ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ క్లబ్ 320 జి గవర్నర్ సింహరాజు కోదండరాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మపురి లయన్స్ అధ్యక్షుడు మామిడాల రవీందర్ కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ పిన్న శ్రీనివాస్ మాట్లాడుతూ గవర్నర్ కోదండరామ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవి ధంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దయతో గవర్నర్ కోదండరాం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సేవ చేసే అవకాశం కలగలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సర్జరావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్నా శ్రీనివాస్, డీసీలు జక్కు రవీందర్, డాక్టర్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు వొజాల మోహన్, కట్ట శ్రీహరి మరియు చుక్క భీమ్ రాజ్, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, మార్కెటింగ్ చైర్ పర్సన్ వినోద్ రావు, మురికి శ్రీనివాస్, అప్పాల లింగన్న, మెరుగు శ్రీనివాస్, గోపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నంలో ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో గురువారం హైదరాబాద్ బసవతారకం ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ను మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఎర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెల్పుల శ్రీనివాస్ రావు బుధవారం తెలిపారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోనీ గ్రామపంచాయతీ కార్యలయం అవరణంలో ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ శిబిరం జరుగుతుందని మండలంలోని ప్రజలు వచ్చి పరిక్షలు చేయించుకోవలని సుచించారు.ఈకార్యక్రమంలో సెక్రటరీ జై పాల్ రెడ్డి,ట్రీజరర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రోడ్డును పరిశీలించిన అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (12) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదేశాల మేరకు ఇబ్రహింపట్నం మండల కేంద్రం శివారు లో రెవెన్యూ,అటవీశాఖల అధికారులు బుధవారం లింక్ రోడ్డును పరిశీలించారు.సర్వే నెంబర్ 18లో ఇబ్రహింపట్నం నుండి యామపుర్ మీదుగా మల్లపుర్ మండలం లోని నడికుట గ్రామ శివారు వరకు వెళ్ళె రహదారిని ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ సిహెచ్ గణేష్,అటవి బిట్ అదికారి గాండ్ల మధుసూదన్ లు పరిశీలించారు.రోడ్డు కు సంబందిత కోలతలు హద్దులు పరిశీలించి ఉన్నత అదికారులకు నివేదిక పంపించారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేఖరి, పెగడపల్లి, నవంబర్ 12 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని దీకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్య క్రమంలో అధ్యక్షులు నంచర్ల పిఏసిఎస్ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, పెగడపల్లి మాజీ ఏఎంసి చైర్మన్ కోరుకంటి రాజేశ్వర్ రావు,బిఆర్ఎస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్ రావు,ప్రశాంత్,రాజశేఖర్ గౌడ్,లక్ష్మణ్,లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## టైర్ బ్రస్ట్‌తో బోల్తాపడ్డ ట్రాలీ

**-రాకపోకలకు అంతరాయం**



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె సమీపం రాష్ట్ర రహదారి పై బుధవారం హైదరాబాద్ నుండి లక్షేట్టిపేట వైపు ఫైబర్ లోడుతో వేగంగా వెలుతున్న టెంపో ట్రాలి టైర్ బ్రస్ట్ కావడంతో రోడ్డుపై బోల్తా పడడంతో ఫైబర్ షీట్స్ మొత్తం రోడ్డుపై పడిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోవడం తో మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో రాజక్క పల్లె గ్రామ యువకులు వాటిని రోడ్డుపైవుంచి తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.వాహనం బోల్తా పడ్డ సమయంలో ఎలాంటి వాహనాలు అడ్డు రాకపోవడం పెద్దప్రమాదం తప్పింది. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 12 :** నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ జగిత్యాల జిల్లా మరియు అర్బన్ యూనిట్ కార్యవర్గాన్ని బుధవారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు కర్బుజా రవీందర్, ప్రధాన కార్యదర్శి కొలిచెర్ల రవీందర్, ఫైనాన్స్ సెక్రటరీ గుండేటి గంగాధర్, అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ రావు, ఉపాధ్యక్షులు సిరికొండ గంగారం, ముద్దం కనకతార, సెక్రటరీ కొప్పు వెంకటరమణ, పసుల మధుసూదన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి జియా వుద్దీన్, ఆకుల పద్మావతి, సంఘాని చంద్రశేఖర్ ను, జగిత్యాల అర్బన్ యూనిట్ కు అధ్యక్షుడిగా ఎన్నికైన మెట్ట మల్లికార్జున, కార్యదర్శి కంటే అంజయ్య, కోశాధికారి వేల్పుల ప్రతాప్, ఉపాధ్యక్షులు చిలువేరు గంగాధర్, మంచికట్ల శారద, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓరుగంటి ప్రభాకర్ రావు, జాయింట్ సెక్రెటరీ గుండేటి రవీందర్, జిల్లా కౌన్సిలర్స్ పోలుకారి చిన్న రాజయ్య, కట్లకుంట కిషన్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం, తపస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య, సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి, భారత్ సురక్ష సమితి నాయకులు కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, మాజీ కౌన్సిలర్ బండారు మల్లికార్జున్, కొత్తకొండ బాలన్న, గాదాసు భూమన్న, అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ శమీయుద్దీన్ ఖుర్షిద్ అలీ, నరేంద్రుల శ్రీనివాస్, ఎడవుల వెంకటరెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, పుప్పాల సత్యనారాయణ, గణపతి, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

**-ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 12 :**

కన్న కొడుకు వృద్ధుడు అయిన తండ్రిని ఇంట్లోంచి గెంటి వేయగా ఆ తండ్రి మంగళవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్‌ను ఆశ్రయించారు. జిల్లా కేంద్రానికి చెందిన పూరంశెట్టి ఆంజనేయులు (70) అనే వృద్ధ తండ్రిని వెంటనే ఆ కొడుకు ఇంటికి హరి అశోక్ కుమార్ తీసుకొని పోగా ఆ కొడుకు ఇంటికి తాళం వేసి తన అత్త గారింటికి కరీంనగర్ వెళ్లి నట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పారు.మరుసటి రోజు బుధవారం ఆ కొడుకు వచ్చిన విషయం తెలిసిన హరిఅశోక్‌కుమార్ తమ సీనియర్ సిటిజెన్స్ కమిటీ ప్రతినిధులను వెంటేసుకొని ఆ కొడుకు ఇంటికి వెళ్లగా తలుపులు తీయక పోవడంతో ఆ కొడుకు ఇంటిముందు ఆ తండ్రితో ధర్నా చేశారు.దీంతో ఆ కొడుకు తలుపులు తీసి తన భార్య ప్రేరణతో ఇంటి నుంచి తండ్రి ని వెళ్ళ గొట్టినట్లు చెప్పి క్షమించమన్నారు. ఆ కోడలుకు,కొడుకుకు హరిఅశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడంతో వారు చుట్టు ప్రక్కల వారిముందు అసోసియేషన్‌కు ఒప్పంద పత్రం రాసిచ్చి తండ్రిని ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,పి. సీ. హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,పూసల అశోక్ రావు,ఎం. డి.యాకోబ్,, వెల్ముల ప్రకాష్ రావు,బొబ్బటి కరుణ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతన బాధ్యలు చేపట్టిన వెంకట ప్రసాద్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల నాయకులతో కలిసి నూతన ఎంపీడీఓను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ పొనుగోటి రామ్మోహన్ రావు,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గొల్ల తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ,ఎస్సి సెల్ అధ్యక్షుడు రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,సప్ప లింగయ్య, నాయకులు సంతోష్,జితేందర్,అజయ్, సంతోష్,హరీష్,సుధాకర్,రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ నిర్వాహకుల ఇష్టారాజ్యం

**-కోతలపై ఒప్పంద పత్రం**
**-మిల్లర్లకు కొమ్ముకాస్తున్న నిర్వహకులు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 12 :**

వరి ధాన్యం కొను గోల్లపై ఐకేపీ కోనుగోలు కేంద్రంలో నిర్వహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారు. వరి ధాన్యం తాలు, తప్పా పేరిట మిల్లర్లకు కేంద్ర నిర్వహోకులు కొమ్ముకాస్తున్నారని దీనికి నిదర్శనమే రైతులతో ఒప్పంద పత్రం రాయించు కోని మరి విక్రయిస్తున్నారని మల్లాపూర్ మండలంలోనీ గొర్రెపల్లి గ్రామంలోని సోషల్ మీడియా గ్రూప్ లో ఒప్పంద పత్రం చక్కర్లు కొడుతుంది.కాగా ఐకెపి నిర్వాహకులు మిల్లర్లు కేంద్ర నిర్వహోకులకు కొమ్ముకాస్తూన్నారని ఆరోపిస్తున్నారు.ఈ విషయమై కేంద్ర నిర్వహోకులను వివరణ కోరగా పొంతనలేని సమాదానం ఇవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆకాల వర్షానికి కొంత ధాన్యం వర్షార్పణం అయితే మరికొంత ధాన్యం కేంద్ర నిర్వహోకులకు దారాదత్తం చెయ్యాల్సివస్తుందని రైతులు తలలుపట్టుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 12 :** మండలంలోని చందోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చిల్వాకోడూరు గ్రామంలో వరి ధాన్యం కొ నుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గందె వెంకట మాధవ్ రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాధవరావు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రం చేసి 17 తేమశాతం ఉండేలా చూసుకోవాల న్నారు. గ్రేడు ఏ రూ.2389, సాధారణ రకం ధర రూ.2369 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ రేవెల్ల సత్యనారాయణ,డైరెక్టర్లు శికినికాతం నాగయ్య, నక్క కొమురయ్య, ఏఎంసి డైరెక్టర్ రాజయ్య, మాజీ ఎంపిటిసిలు మహబూబ్, దాసరి తిరుపతి, గ్రాముస్తులు తొట్ల లక్ష్మీరాజం, కూన మొండయ్య, చెన్నయ్య, కనకయ్య, కూన రాజేందర్, విండో కార్యదర్శి ఎండి. హఫీజ్ పాషా, రైతులు, కో నుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాదినేని జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి,ధర్మపురి,నవంబర్ 12 :** ధర్మపురి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మాజీ జడ్పిటిసి బాదినేని రాజేందర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అంతకు ముందు అభిమానులు ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,కాంగ్రెస్ నాయకులు సింహారాజు ప్రసాద్, భారాస నాయకులు, కుమ్మరి లక్ష్మణ్,ఆర్ఎంపీ వైద్యుడు సిరికొండ అశోక్ ఉయ్యాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి వివేక్



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 12 :** ధర్మపురి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేణిగుంట ప్రసాద్ మమత దంపతుల కూతురు ఐశ్వర్య వివాహం హరిహరనాథతో ఇటీవల జరగగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ఇంచార్జిగా ఉండగా వివాహానికి హాజరు కాలేదు. బుధవారం ధర్మపురిలో నవవధువరులను తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# వాగ్దేవి డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## -విద్యార్థి సంఘాల డిమాండ్

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ నవంబర్ 12 :** హుజురాబాద్ పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కళాశాలను ఒకచోటి నుండి మరోచోటికి మార్చుతూ విద్యార్థులను అయోమయానికి గురి చేస్తోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.బుధవారం హుజురాబాద్ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ



మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్, అఖిలభారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ..పట్టణంలోని సూపర్ బజార్‌లో వాగ్దేవి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న యాజమాన్యం పరీక్షల సమయంలో డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లోని పాత జాగృతి కళాశాల భవనంలో పరీక్షలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోందని ఆరోపించారు. శాతవాహన యూనివర్సిటీ అధికారులు ఇది తెలిసినప్పటికి పట్టించుకోవడం లేదని, ఇప్పటికే బిల్డింగులు మార్చి మార్చి విద్యార్థులను అయోమయానికి గురి చేశారని అన్నారు.పరీక్షల సమయంలో పరీక్షలు నివహించే భవనాలు మార్చడమేమిటని ప్రశ్నించారు.తక్షణమే యూనివర్సిటీ అధికారులు విచారణ జరిపి వాగ్దేవి డిగ్రీ కళాశాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్,భరత్,నవీన్, సాయి, సందీప్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ విద్యార్థి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 12 :** పెద్దపల్లి పట్టణం బంధంపల్లి వ్యవసాయ బావిలో దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఉదయం జరిగింది. పెద్దపల్లి పట్టణ ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప-సురేందర్ దంపతుల కుమారుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విశ్వతేజ (18) పెద్దపల్లిలో ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు.కుమారుణ్ణి ప్రయోజకున్ని చేయాలనే ఉద్దేశంతో విశ్వతేజను కరీంనగర్ కళాశాలలోని హాస్టల్ లో ఉండి చదువుకోవాలని తండ్రి నచ్చజెప్పాడు.ఈక్రమంలో మంగళవారం రాత్రి హాస్టల్‌కు వెళ్లనని తల్లిదండ్రులతో గొడవపడి వారు మంద లించారని విశ్వతేజ్ మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయాడు.రాత్రి కూడా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం బంధంపల్లి శివారులోని వ్యవసాయ బావి సమీపంలో అతడి చెప్పులు, సెల్ ఫోన్ కనిపించడంతో





కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు.దాదాపు రెండు గంటలకుపైగా గాలింపు చర్యలు చేపట్టి న అనంతరం వ్యవసాయ బావిలో ఉన్న విశ్వతేజ మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కుమారుడి మరణంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప-సురేందర్ దంపతుల రోదనలు మిన్నంటాయి. పలువురు ప్రజాప్రతినిధులు, బంధు వులు ఘటనాస్థలికి చేరుకుని శోకార్తు లైన కుటుంబాన్ని ఓదార్చారు. ఎమ్మెల్యే విజయ రమణారావు సతీమణి పావని విశ్వతేజ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈర్ల స్వరూప సురేందర్ దంపతులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె భగవంతుడిని కోరుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి పావని వెంట పరామర్శించిన వారిలో పెద్ద పెల్లి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,వైనాల రాజు మిను మాల ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్ఐ లక్ష్మణ్ రావు దర్యాప్తు చేస్తున్నారు.అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి,ఎమ్మెల్యే విజయ రమణారావు.విశ్వతేజ్ అంత్యక్రియల్లో రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొన్నారు. మృతుని తల్లి దండ్రులు స్వరూప, సురేందర్‌లను పరామర్శించి ఓదార్చారు.మృతుని పార్థీవ దేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వతేజ్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 12 :** లయన్స్ క్లబ్ 320జి (ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్) జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం పుట్టినరోజు సందర్భంగా, లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ సభ్యులు, లయన్ సింహరాజు కోదండరాం గారి నాయకత్వంలో పేద ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలు అందించడం జరుగుతోందని తెలిపారు. ఆయన ఎల్లప్పుడూ సేవామూర్తిగా, సమాజనికి సేవ చేయాలనే కృతనిశ్చయంతో పనిచేస్తారని ప్రశంసించారు. వారి నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని సభ్యులు పేర్కొన్నారు. సమాజంలో అవసరమైన ప్రతి చోట లయన్స్ క్లబ్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, కో ఆర్డినేటర్




మొల్మూరి శ్రీనివాస్ సభ్యులు కనకయ్య, శేషి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 12 :** రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ డిస్టిక్ గవర్నర్ కోదండరాం జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో సుమారు 70మంది నిరుపేదలకు బుధవారం అన్నప్రసాదం పంపిణీ చేశారు.పట్టణంలోని ఇటిక్యాల్ రోడ్డు వద్ద ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్, కాటిపెల్లి రాంరెడ్డి,కొమ్ముల ఆది రెడ్డి,బొమ్మకంటి నవీన్,ఆడెపు రాంప్రసాద్,కట్ల నర్సయ్య,పారిపెల్లి శ్రీనివాస్, మోర రామ్మూర్తి,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**చురకలు విలేకరి, మల్లాపూర్,నవంబర్ 12 :** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బీజేపీ మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి బుధవారం లబ్దిదారుల కు అందజేశారు.మల్లాపూర్ గ్రామానికి చెందిన రాజశేఖర్ కు రూ.24వేలు, మొగిలిపేట గ్రామానికి చెందిన రమ్యకు రూ.14వేలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి,గడ్డం నర్సారెడ్డి,ఎర్ర రాజు,కోలా రాజేందర్,మొరపు జలపతి, జోగినాపెల్ల లక్ష్మారెడ్డి, మొరపు జలపతి,మండస్వామి,అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్, ధర్మరాజు,పీట్ల సాయిరాం,రమణా,లచ్చన్న,రామదాసు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శలు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 12 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ఆర్ ఎం పీ వైద్యుడు పొన్నోజు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా బుధవారం జరిగిన దశదిన కార్యక్రమానికి పలువురు హాజరై బాధిత కుటుం బాన్ని పరామర్శించారు.పిఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావులకార్ వెంకటేష్,బిజెపి గంగిశెట్టి రాజు,బిఆర్ఎస్ రావుల రాజలింగా రెడ్డి, ఉపాధ్యాయుడు బొమ్మకంటి మురళీధర్, మున్సిపల్ ఉద్యోగి దేవోజుల శ్రీనివాస్, అనిల్,బీజేపీ నాయకుడు ఎంపటి సుధీర్,గంగారాం మాజీ సర్పంచ్ నరహరి తిరుపతి రెడ్డి,వ్యాపారవేత్త అకినేపల్లి అనిల్,గోలి సురేష్ శ్రీపతి బాపురావు, లెక్చరర్ నాగుల వెంకట రమణ,వరంగల్ సాక్షి బ్యూరో గడ్డం రాజిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి,తిరునగరి ఆంజనేయస్వామి, కేశిరెడ్డి నర్సింహా రెడ్డి,సృజన్ రాధాకృష్ణ తదితరులు వెంకటేశ్వర్లు కుమారులు పొన్నోజు సంతోష్, డాక్టర్ పొన్నోజు శ్రీనివాస్‌లను పరామర్శించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఆర్ఎంపీ వైద్యునిగా వెంకటేశ్వర్లు గ్రామీణ రోగులకు వెలకట్టలేని సేవలందించారని ప్రశంసించారు. అయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.ఆయన చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సహాయంలో ప్రతి రైతుకు న్యాయం

**-రాష్ట్రమంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 12 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం చెన్నూరు మండలంలోని శివలింగాపూర్ గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు మద్దతు ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే లభిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ మధ్యవర్తుల పాలవ్వకుండా, రైతులు నేరుగా ప్రభుత్వ కేంద్రాలకు తమ పత్తి తేవాలని సూచించారు.అధికారులు తెలిపారు.గ్రేడ్-ఏ పత్తి క్వింటాలుకు రూ. 8100 చొప్పున ధరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని.రైతుకు ఇబ్బంది లేకుండా వెంటవెంటనే పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. మంత్రివర్యులు అధికారులను ఉద్దేశించి, కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలనీ, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

# మహిళల భద్రత షీ టీం లక్ష్యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 12 :** మహిళల భద్రత షీ టీం లక్ష్యమని షీ టీం సభ్యురాలు స్నేహలత అన్నారు .బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో ముత్తారం లోని టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ సంతోష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయం పుష్కరోత్సవములు, మహా కుంభాభిషేకము, శ్రీ కాలభైర స్వామి, సంతాన నాగేంద్ర స్వామి ప్రతిష్ట.. హంపి పీఠాధిశులు విద్యారణ్య విరూపాక్ష పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వాముల వారి కరములచే తేదీలు: 13,14,15 నవంబర్ 2025 శ్రీ సుఖానందనాథ దీక్షానామాంకితులు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ గారి ఆధ్వర్యమున బ్రహ్మశ్రీ రామకోటి రామ చంద్ర శర్మ గారి పర్యవేక్షణలో వైభముగా జరుగును.తేది : 13-11-2025 ఉ6గంలకు సుప్రభాతం,నిత్యపూజ, రుద్రాభిషేకం గురువారం రోజున ఉ? 9 గంలకు శాన్తి పాఠం,స్వస్తివాచనం ఋత్విగ్వరణం దేవతా ఆహ్వానం, ప్రధాన కలశ స్థాపన ఉ 11 గంలకు లక్ష నాణములచే శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారికి అభిషేకము. మ 3 గంలకు కుండ సంస్కారం, అగ్నిప్రతిష్ట స్థాపిత దేవతా హవనం, సా 6గంలకు జలాధివాసము సాయంకాలం పూజ తీర్థప్రసాదం. తేది: 14-11-2025 శుక్రవారం రోజున ఉ6గంలకు సుప్రభాతం, నిత్యపూజ ఉ 8గం.లకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఉ 9 గంలకు రుద్ర పంచసూక్త హవనం. ఉ 11 గంలకు సువాసినీ స్త్రీలచే సామూహిక కుంకుమార్చనలు. మధ్యాహ్నం శ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామి వారి అనుగ్రహ భాషణం.మ 3 గంటలకు మూల మంత్ర హవనం, సా. 5గం లకు ధాన్యాధివాస శయ్యాదివాస, పుష్పాధివాసముల పూజ. సా 6 గం లకుస్వామివారి ఎదురుకోలు ఉత్సవం, పూజ తీర్థ ప్రసాదములు.తేది : 15-11-2025ఉ 4 గంలకు గర్తన్యాసం, ఉ 5:30 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట శనివారం రోజున విగ్రహ ప్రతిష్ట, ఉ 9 గం.ఎలకు ప్రాణప్రతిష్ట, కళాన్యాసం, నేత్రోన్మిలనం మహాబలి నివేదన. ఉ? 11 గంలకు పూర్ణాహుతి, 308 కలశములచే మహా కుంభాభిషేకం .మ 3 గంలకు శివపార్వతీ కల్యాణం - ఆశీర్వచనం సా 6 గంలకు స్వామి వారి పల్లకి సేవఈ మూడు రోజులు సువాసిని స్త్రీలచే సౌందర్య లహరి, లలితా సహస్ర నామ పారాయణములు జరుగును.ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పాత్రులు కాగలరని కార్యనిర్వాహణ కమిటీ గ్రామస్తులు కోరారు.

# ఘనంగా శివ పరాశక్తి పీఠంలో చండీ యాగం, రుద్ర హెూమాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 12 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని శివ పరాశక్తి పీఠంలో పీఠాది పతి మనోహర్ రాజు గురూజీ ఆధ్వర్యంలో బుధవారం మహా చండీ యాగం,రుద్ర హెూమం అత్యంత ఘనంగా నిర్వహించారు.ముందుగా గణపతి పూజ తో ప్రారంభం అయిన హెూమం లో ముస్తాబాద్ లోని అయ్యప్ప దేవాలయానికి చెందిన రాజు గురు స్వామికి గురు పూజ జరిగింది. అనం తరం చండీ యాగం,రుద్ర హెూ మాలు ఋత్వికులు, పూజారుల వేద మంత్రాల మధ్య ఘనంగా జరిగింది.ఈ యాగం లో, హెూ మంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ జరిగింది. యాగంలో,హెూమంలో పాల్గొన్న ప్రముఖులకు పీఠాది పతి మనోహర్ రాజు గురూజీ దంపతులు శాలువాలతో ,పీఠం జ్ఞాపికను అందించి సన్మానించారు.

# మత్స్యకారులకు ఐడి కార్డులు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 12 :** మంథని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోతరవేని క్రాంతి ఆధ్వర్యంలో 32 మంది నూతన మత్స్య కార్మికులకు సభ్యత్వాలు వాటి గుర్తింపు కార్డు లను పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య మరియు పెద్దపల్లి జిల్లా అధికారి నరేష్ నాయుడు చేతుల మీదుగా బోయిన్ పేట్ లక్ష్మీదేవర గుడి ప్రాంగణంలో అందజేశారు.అనంతరం నూతన సభ్యత్వాల గురించి రెండు సంవత్సరాల నుండి పెద్దపల్లి జిల్లాలో మొదటి సారి సభ్యత్వాలు అందేలా కృషి చేసిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ మంథని అధ్యక్షులు పోతరవేని క్రాంతి గారిని సన్మానించిన నూతన సభ్యత్వాలు అందుకున్న మత్స్యకార్మికులు.ఈ కార్యక్రమంలో మంథని మాజీ అధ్యకులు పోతరవేని లక్ష్మిరాజం మంథని డైరెక్టర్లు కుంట బద్రి సిలివేరి భూమన్న బయ్యా రాజేష్ మరియు అధిక సంఖ్యలో మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

# నిత్యం యోగ చేయండి - ఆరోగ్యంగా ఉండండి : జి.ఎంలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 12 :** నిత్యం యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్ (ఐ.ఆర్.యస్) ఆదేశాలమేరకు సింగరేణి సంస్థలో పని చేయు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కొరకు 'షణ్ముక శివచంద్ర' హైదరాబాద్ యోగా గురువుచే "ప్రాచీన యోగా దినచర్య" కార్యక్రమం "మిషన్ హెల్తి సింగరేణి" అనే కార్యక్రమం స్థానిక సిఎస్పిఓవి క్లబ్ నందు బుధవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సమాజంలో ముఖ్యంగా మంచి కుటుంబం, మంచి ఉద్యోగిగా యోగా వలన కలుగు ఫలితాల గురించి ఈ కార్యక్రమం గౌరవ చైర్మన్ గారు ఏర్పాటు చేయడం జరిగినదని ఇట్టి దానిని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ ఆచరించి ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు. తదుపరి యోగా గురువు 'షణ్ముక శివ చంద్ర' సుదీర్ఘ అనుభవం 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమంలో భాగంగా యోగా వలన కలుగు ఫలితాలు ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చిన్న పాటి సూక్ష్మ వ్యాయామాల మీదా జబ్బుల నివారణ తదితర వాటి మీదా అవగాహన కలిగించడం జరిగింది.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, శ్రీనివాస్ రావు, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటూజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ తో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఖేల్ ఉత్సవ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 13:** విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని మరియు వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహిం చినటువంటి "ఖేల్ ఉత్సవ్" కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇప్పించాలని నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని వారు తెలిపారు. పాఠశాలలో విద్యార్థు లకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యా యులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిల లో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక శిక్షణలో ఇచ్చినటు వంటి ప్రోత్సాహాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా పాఠశాల స్థాయిలో నిర్వహించి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు.వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందని మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు.ఉత్సవాలలో భాగంగా ఫుట్బాల్, బాస్కెట్ బాల్, త్రో బాల్, నెట్బాల్, ఖోఖో, కబడ్డి, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు.పాఠ శాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యశ్వంత్ దాసరికి "యువ శాంతి దూత" అవార్డు



**చురకలు ప్రతినిధి, వరంగల్, నవంబర్ 12 :** వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈసిఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరికి అంతర్జాతీయ శాంతి ప్రోత్సాహక సంస్థ నుండి "యువ శాంతి దూత అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రదానం చేశారు.యశ్వంత్ దాసరి క్రీడా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, శాంతి మరియు సామరస్య విలువలను ప్రోత్సహించినందుకు ఈ గౌరవం లభించింది.యశ్వంత్ దాసరి తల్లిదండ్రులు విజయ్ కుమార్ , వసంత తమ కుమారుడు సాధించిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. యశ్వంత్ దాసరి మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు గొప్ప ప్రేరణ. భవిష్యత్తులో భారతదేశా నికి కీర్తి తేవడానికి ఎయిర్ పిస్టల్ షూటింగ్ రంగంలో మరింత కృషి చేస్తాను," అన్నారు.

# నిరుపేద కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట సాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నీరంక స్వప్న చికిత్స కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు.దుమాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నీరంక స్వప్న గత కొద్ది రోజులు గా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ఈ మధ్యకాలంలోనే తన భర్త రవి కి బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా నిమ్స్ హాస్పిటల్లో చికిత్స కోసం చేర్పించడం జరిగింది. వారి వైద్య ఖర్చులకోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట వారు స్పందించి తమ వంతు సహాయంగా 12000 వేల రూపాయలను అందజే యడం జరిగింది. అదేవిధంగా బాల్య మిత్ర ఫౌండేషన్ గొల్లపల్లి సభ్యులు తమ వంతు సహాయంగా 4500 రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొలనూరు శంకర్, ట్రెజరర్ రావుల ముత్యం రెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాసరెడ్డి, పయ్యావుల రామచంద్రం, పార్టీ దేవయ్య, జనగామ సత్యనారాయణ మొదల గువారు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో దుమాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నీరంక స్వప్న చికిత్స కోసంఆర్థిక సహాయం అందజేత. దుమాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నీరంక స్వప్న గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ఈ మధ్యకాలంలోనే తన భర్త రవి కి బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా నిమ్స్ హాస్పిటల్లో చికిత్స కోసం చేర్పించడం జరిగింది. వారి వైద్య ఖర్చులకోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట వారు స్పందించి తమ వంతు సహాయంగా 12000 వేల రూపాయలను అందజేయడం జరిగింది. అదేవిధంగా బాల్యమిత్ర ఫౌండేషన్ గొల్లపల్లి సభ్యులు తమ వంతు సహాయంగా 4500 రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొలనూరు శంకర్, ట్రెజరర్ రావుల ముత్యం రెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాసరెడ్డి, పయ్యావుల రామచంద్రం, పార్టీ దేవయ్య, జనగామ సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు.

# మండల అధికారులను సన్మానించిన మాజీ ఎంపీటీసీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 12:** నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఎంపీడీఓ, ఎంపీవో, సెక్రటరీల ను సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో సన్మానించారు.కమాన్ పూర్ మండలానికి ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ప్రియాంక ఎంపీ ఓ సౌమ్య తో పాటు కార్యదర్శి మహిళా అధికారులకు స్వాగత సన్మానం చేశారు. సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి. అర్హులైన పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విన్నవిస్తూ అలాగే పేద ప్రజలకు సాయం అందించే దిశగా మావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు అందిస్తామని బోనాల వెంకటస్వామి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతీ, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, గన్నెవరపు రవి, మట్ట మల్లేష్, గెల్లు లింగయ్య, కళ్లేపల్లి నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

### వర్షం పడినప్పుడల్లా

## ఆ గ్రామానికి రాకపోకలు బంద్

### -నాలుగు కానల బ్రిడ్జి నిర్మించండి




చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 12 : వర్షాలు పడినప్పుడల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామానికి రాకపోకలు బందు అయ్యి ప్రతిసారి గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి అక్క పెల్లి శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి ఆలయం నుండి కోనరావుపేట మండలం శివంగల పల్లి, కొనరావు పేట మండల కేంద్రానికి ప్రతినిత్యం ఈ రోడ్డు గుండా వివిధ రకాల వాహనాల రాకపోకలు కొనసాగుతాయి. వర్షా కాలంలో రాయిని చెరువు కంచర్ల వెంకట్రాయిని చెరువు అల్మాస్ పురంలోని రంగ చెరువు ఈదుల చెరువులు అలుగులు దుంకినప్పుడల్లా వరద నీరు పొంగి ప్రవహించడంతో అక్క పెల్లి వాగు రెండు మూడు రోజులపాటు దాటనివ్వదు దీంతో ఆ గ్రామానికి రాకపోకలు బంద్ అవుతా యి. దీంతో గ్రామస్తులు అల్మాస్పూర్ దుమాల గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి, అక్క పెల్లి గ్రామము ఏర్పాటు నాటి నుండి నేటి వరకు వాగు పై బ్రిడ్జి లేక ఇబ్బందుల పాలు అవుతున్నామని పట్టించుకున్న నాథుడే లేడని ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము నాలుగు కానల బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణము పూర్తి చేయించాలని , కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ భూమిరెడ్డి మాదాస్ బాబు, ఫోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొప్పుల రవీందర్ రెడ్డి , బిజెపి పార్టీ నాయకులు గోంగూరి ప్రదీప్ రెడ్డి మానుక కుమార్ యాదవ్, అక్క పెల్లి గ్రామస్తులు కోరుతున్నారు,

## యుటిఎఫ్ టెమ్రిస్ ఉమ్మడి జిల్లా కమిటీ





**చురకలు ప్రతి నిధి కరీంనగర్, నవంబర్ 12:** టీఎస్ యుటిఎఫ్ అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ మైనారిటీ గురుకుల ఉపాధ్యా య సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని టెమ్రిస్ రాష్ట్ర కార్యదర్శి భూపేందర్ కౌర్,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,ప్రధాన కార్యదర్శి కెఎఫ్ జావేద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా డా.ఒల్లాల శ్రీనివాస్ (కరీంనగర్ బాయ్స్-1),ప్రధాన కార్యదర్శిగా షేక్ బాబా(హుజురాబాద్), ఉపాధ్యక్షులుగా రెవోజు స్వామి (కరీంనగర్),అనిత(మానకొండూర్), కోశాధి కారిగా జి.సంధ్య(సిరిసిల్ల) ఆడిట్ కమిటీ కన్వీనర్స్ గా నిజాముద్దీన్ (జగిత్యాల), ఎం.శ్రావణి(పెద్దపల్లి), కార్యదర్శులుగా కే.శ్రావణి(జమ్మికుంట),క్రాంతి కుమార్,జి.సుచరిత,ఎన్. హరికృష్ణ, కె.చిరంజీవి(కరీంనగర్), డి.శ్రీలత (చొప్పదండి), సంయుక్త (జగిత్యాల), సాహిత్య(ధర్మపురి),డి.వినోద(మంథని),ఏ. హరీష్(మెట్పల్లి), ఏ.శ్రీలత (సిరిసిల్ల)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి భూపేందర్ కౌర్ మాట్లాడుతూ మైనారిటీ గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని,అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

